ఓదెల : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు

పల్లెల్లో మౌలిక వసతులు కల్పిస్తా

● ఎమ్మెల్యే విజయరమణరావు ● అభివృద్ధి పనులు ప్రారంభం

ఓదెల/జూలపల్లి జనవరి 25: పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావు అన్నారు. గురువారం ఆయన కొమిరె పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొమిరె- అబ్బిడిపల్లి రోడ్డు, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. జూలపల్లి మండలం కోనరావుపేటలో ఈజీఎస్ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల విజ్ఞప్తి మేరకు కొమిరెలో మహిళా సమాఖ్య బిల్డింగ్‌కు నిధులు మంజూరు చేయిస్తానని, డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మూల ప్రియాంక-ప్రేంసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ ఐరెడ్డి సరోజన-కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి, మాజీ సర్పంచులు లింగయ్య, వెంకటస్వామి, నాయకులు చింతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, గుండేటి ఐలయ్యయాదవ్, బోడకుంట శంకర్, దొడ్డె శంకర్, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో అబ్దుల్ వాజిద్, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి జూలపల్లిలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్, సర్పంచులు కూసుకుంట్ల మంగ, దారబోయిన నరసింహం, బంటు ఎల్లయ్య, మాంకాలి తిరుపతి, కొత్త శకుంతలా రవీందర్, ఎంపీటీసీ దండె వెంకటేశం, విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, డీఈ శంకరయ్య, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో కిరణ్, ఏపీవో సదానందం, కార్యదర్శి సంతోష్ కుమార్, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, కత్తెర్ల రాయమల్లు ఉన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

అప్పన్నపేటలో ఇంగ్లీష్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

పెద్దపల్లి రూరల్, జనవరి 25: విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట జడ్పీ స్కూల్‌లో 2006-07 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమకూర్చిన టీ షర్టులను గురువారం కలెక్టర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా బోధిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులకు పంపించాలని సూచించారు. ప్రతి బుధవారం లంచ్ అండ్ లెర్న్ కార్యక్రమం కింద అధికారులు స్కూళ్లను సందర్శించి వసతులు, మధ్యాహ్నభోజనం గురించి తెలుసుకుంటున్నారన్నారు. మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన డీ శృతిని కలెక్టర్ అభినందించి జ్ఞాపికను అందజేశారు. కాగా, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించేలా చర్యలు తీసుకోవాలని పూర్వ విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. సర్పంచ్ చీకటి స్వరూప పోచాలు, డీపీవో చంద్రమౌళి, ఎంఈవో సురేందర్‌కుమార్, హెచ్ఎం పురుషోత్తం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మొట్మూరి విజయరావు, డీహెచ్ఈడబ్ల్యూవో కో ఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్టు సంధ్యారాణి ఉన్నారు.

గోదావరిలో రెండు మృతదేహాల గుర్తింపు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 25: ఖని గోదావరి ఒడ్డున గురువారం కొయ్యడ రాకేశ్(34), నజిముద్దీన్ మృతదేహాలను గోదావరిఖని టూటౌన్ పోలీసులు గుర్తించారు. గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన రాకేశ్.. తన తండ్రి సింగరేణి ఉద్యోగిగా రిటైర్డ్ అయిన తర్వాత పెద్దపల్లిలో ఉంటున్నారు. కొన్నేండ్లుగా మతిస్థిమితం కోల్పోయాడు. మూడేండ్ల క్రితం నదిలో దూకగా రీవర్ పోలీసులు కాపాడారు. ఈ నెల 19న పెద్దపల్లి నుంచి బెంగళూరుకు డాక్టర్ అపాయిట్‌మెంట్ కోసం ఇంటి నుంచి బయలుదేరి అదృశ్యమై గోదావరి నదిలో మృతిచెందాడు. మృతుని చోక్క టైలర్ చిరునామా ఆధారంగా పోలీసులు గుర్తించారు. మృతుడి తల్లి 15 ఎండ్ల క్రితం మరణించగా సోదరి, సోదరుడు ఉన్నారు. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు టూటౌన్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐ ఫరీద్ కేసు నమోదు చేశారు. అలాగే గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన ఇంటర్నెట్ సెంటర్ నిర్వహకుడు షేక్ నజిముద్దీన్ (34) పంటి నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మనోవేదనకు గురై బైక్, చెప్పులను గోదావరి నది ఒడ్డున పెట్టి అదృశ్యమయ్యాడు. మృతుని సోదరుడు గౌసోద్దీన్ ఫిర్యాదుతో వన్‌టౌన్ పోలీసులు విచారణ చేపట్టగా గోదావరిన దిలో మృతదేహం లభించింది. పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఇతనికి భార్య, కొడుకు ఉన్నారు.

వీడియో గ్రాఫర్ బలవన్మరణం

జ్యోతినగర్, జనవరి 25: ఎన్టీపీసీ కృష్ణనగర్‌కు చెందిన వీడియో గ్రాఫర్ ముత్యం రమేశ్ (36) బుధవారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ తెలిపిన వివరాల ప్రకారం.. అవుట్‌డోర్ వీడియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న రమేశ్ పదేండ్ల క్రితం భార్యతో విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ముత్యం సరోజన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఠాకూర్‌కు భారతరత్నపై హర్షం

జ్యోతినగర్, జనవరి 25: బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారత రత్న ఇవ్వడంపై తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఎన్టీపీసీ శాఖ హర్షం వ్యక్తం చేసింది. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు. ఇక్కడ సంఘం గౌరవాధ్యక్షుడు కంది చంద్రయ్య, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెయ్యిగండ్ల సదానందం, ముత్యాల విజయ్‌కుమార్, టీ మధునయ్య, సిలివేరు అంజయ్య, ఆర్ శంకర్, కంది కుమార్, రమేశ్, విలాసాగర్ ఉన్నారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Smt Amena Begum W/o Mohammad Khaja Baba R/o Ashoknagar locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

All that the part and parcel of open land to an extent of 51.55 Square yards of part of dismantled H.No. 19-7-155 situated at Ashoknagar locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : Drainage lane
West : House of Md. Saleem Pasha bearing H.No. 19-7-115
North : House of Shakeel Pasha bearing H.No. 19-7-123
South : Road

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 7 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

గడువులోగా జాతర పనులు పూర్తిచేయాలి

అంతర్గాం, జనవరి 25: ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు గోలివాడ గోదావరి నదితీరంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ సూచించారు. గురువారం గోలివాడ జాతర స్థలాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీపీసీ జాతర కమిటీకి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఇక్కడ జాతర కమిటీ చైర్మన్ హనుమాన్‌రెడ్డి, సర్పంచ్ రమేశ్, ఎంపీడీవో యాదగిరి ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

జూలపల్లి : సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న ఎంపీపీ, అధికారులు

పెద్దపల్లి : సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్లు, అధికారులు

పెద్దపల్లి, జనవరి 25: ప్రజాస్వామ్యంలో బలమైన ఆయుధమైన ఓటు హక్కును వినియోగించుకొని సమర్థులను ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) జే అరుణశ్రీ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి పాల్గొన్నారు. సీఈసీ సీఈఓ సందేశాన్ని ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లు అన్ని ఎన్నికల్లో ఓటేస్తూ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. కొత్తగా ఓటు నమోదు చేయించుకున్న వారికి ఓటరు కార్డులు పంపిణీ చేశారు. పెద్దపల్లి ఆర్డీవో సీహెచ్ మధుమోహన్, జిల్లా అధికారులు, ఎలక్షన్ డీటీ ప్రవీణ్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్,జనవరి25: మండలంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆఫీసు, ప్రభుత్వ స్కూళ్లల్లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాహెద్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్‌కుమార్, గిర్దావర్లు ఉదయశ్రీ, నర్సింగం, ఎంఈవో రాజయ్య, హెచ్ఎం సునీత, బీఎల్వోలు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జనవరి 25: జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 'జాతీయ ఓటరు దినోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి సీనియర్ సిటిజన్లను సన్మానించారు. కొత్త ఓటర్లకు గుర్తింపుకార్డులు అందజేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఓటు హక్కు ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేశారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దారబోయినరసింహం, తహసీల్దార్ బసీరొద్దీన్, హెచ్ఎం లక్ష్మణ్, ఉప సర్పంచ్ కొప్పుల మహేశ్, ఆర్ఐలు సదయ్య, స్వర్ణలత ఉన్నారు.

ధర్మారం,జనవరి25: ధర్మారం ప్రాథమిక పాఠశాలలో గురువారం రెవెన్యూ శాఖ అధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. స్కూల్ ఆవరణలో బీఎల్‌వోలు ఓటు ప్రాధాన్యతను తెలిపుతూ ముగ్గును వేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎంపీడీవో భీమ జయశీల ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ డీటీ మల్లారెడ్డి, ఆర్ఐలు అంజయ్య, రమ్య,పాఠశాల హెచ్ఎం మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

సుల్తానాబాద్, జనవరి 25: సుల్తానాబాద్ తహసీల్ ఆఫీసులో ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ సీనియర్ సిటిజన్లు, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. అంతకుముందు ఓటు అవశ్యకతపై ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఓటుహక్కు, ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది..

మంథని,జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని మంథని ఆర్డీవో హనుమా నాయక్ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంథనిలో పలు పాఠశాలల విద్యార్థులు, కార్యాలయ సిబ్బందితో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్డీవో ఓటు ప్రాముఖ్యతను వివరించారు. అంబేద్కర్ చౌక్‌లో మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సీనియర్ సిటిజన్స్, తొలిసారి ఓటు హక్కు నమోదు, తొలిసారి ఓటు వేసిన యువ ఓటర్లను సత్కరించారు. మంథని నియోజకవర్గంలో 82 శాతం ఓటింగ్ నమోదైందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 10శాతం కావాలన్నారు. కార్యక్రమంలో మంథని తహసీల్దార్ డీ రాజయ్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తూము రవీందర్, నాయబ్ తహసీల్దార్ (ఎలక్షన్) ఠాకూర్ సంతోష్ సింగ్, నాయబ్ తహసిల్దార్ ఎస్ గిరి, గిర్దావర్లు వెంకటరాజు, త్రివేణి, వివిధ విభాగాల సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

రామగిరి, జనవరి 25: రామగిరి తహసీల్, మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. జీఎం కార్యాలయం సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ రాంచందర్ రావు, ప్రోగ్రాం అధికారి దుర్గారావు, సివిల్, సీఎస్ఈ విభాగాల అధిపతులు శ్రీనివాసులు, రాంనరేశ్, డీఈఈ సతీశ్, ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇన్‌చార్జి రమణ, డీటీ రాకేశ్, పీడీ కృష్ణారెడ్డి, సదానందం, అధ్యాపకులు, ఉద్యోగులు, వలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

జ్యోతినగర్, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం ఎన్టీపీసీ టీటీఎస్ జడ్పీ హైస్కూల్ జరిగిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఆయుధమని ఓటు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం 80 ఏండ్లు దాటిన ఓటర్లను సన్మానించారు. విద్యార్థులతో రామగుండం తహసీల్దార్ కుమారస్వామి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, పాఠశాల హెచ్ఎం జయరాజ్, జ బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, వికలాంగులు, వృద్ధులు ఉన్నారు.

అంతర్గాంలో..

అంతర్గాం, జనవరి 25: మండలంలోని ముర్మూర్ పోలింగ్ కేంద్రంలో అంతర్గాం తహసీల్దార్ రామోహ్మన్ విద్యార్థులతో ర్యాలీ తీశారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ఓటు అవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీఓ యాదగిరి, సర్పంచ్ బాల వేణు స్వామి, రాజేందర్, రవీందర్‌రావు ఉన్నారు.

ఓటరు దినోత్సవం

కమాన్‌పూర్, జనవరి 25: మండలంలోని అన్ని పంచాయతీల్లో ఓటరు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కూడళ్లలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వంగళ మోహన్ రెడ్డి, ఎంఈవో సంపత్ రావు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, జనవరి 25: స్థానిక సింగరేణి స్టేడియంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. అన్ని గనుల, డిపార్ట్‌మెంట్ల అధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు తెలిపారు. కార్యకమంలో ఎస్ఓటూ జీఎం రాంమోహన్, ఏజీఎం లక్ష్మీనారాయణ, డీజీఎం నాగేశ్వరరావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మదన్ మోహన్, ఎస్ఓ వీరారెడ్డి, సారంగపాణి, వసంత్‌కుమార్ ఉన్నారు.

బహుమతులు అందజేత

మంథని, జనవరి25: సంక్రాంతి సందర్భంగా మంథని గిరిజన గురుకుల కళాశాలలో (బాలికలు)ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు ఎస్ఐ రాణి వర్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లెల్ల ప్రశాంత్, మండల అధ్యక్షుడు బందెల రాజకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్, ఉపాధ్యక్షుడు బావు రవి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

గామాల్లో మెడికల్ క్యాంపులు

ధర్మారం,జనవరి25: నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో రచ్చపల్లి, లంబాడి తండా (బీ), సాయంపేట గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు.క్యాంపుల్లో వైద్యుడు గౌతమ్ పరీక్షలు చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. రచ్చపల్లిలో 124 మంది, సాయంపేటలో 85 మంది, లంబాడి తండా (బీ)లో 73 మందిని పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పీలు కృష్ణవేణి, శ్రీలత, అంజలి, పీహెచ్ఎన్ విజయ లలిత, హెచ్ఎస్ జయ, జీవరాణి, హెల్త్ అసిస్టెంట్ అట్ల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనింగ్ సర్దార్‌ను పరామర్శించిన సీఎండీ

గోదావరిఖని, జనవరి 25: జీడీకే-2 ఇంక్లైన్‌లో సోమవారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్సపొందుతున్న మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డిని గురువారం రాత్రి సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పరామర్శించారు. వైద్య సేవలను ఎప్పటికప్పుడు తనకు తెలియపరుచాలని డీవైసీఎంవో డాక్టర్ బాలకోటయ్యను ఆదేశించారు. అనంతరం సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, మెరుగైన వైద్యచికిత్సకు సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

రోగులతో మాట్లాతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి టౌన్, జనవరి 25: ఆపదలో వచ్చిన వారిని అక్కున చేర్చుకోని మెరుగైన వైద్యమందించాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వైద్యసిబ్బందికి సూచించారు. గురువారం ఆయన జిల్లా దవాఖానను సందర్శించారు. వార్డుల్లో కలియదిరిగారు. రోగులతో మాట్లాడి చికిత్స తీరును తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. దవాఖానకు వచ్చేవారితో మర్యాదగా మెలగాలని సిబ్బందికి సూచించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వ వైద్యానికి పెద్దపీట వేశారని కొనియాడారు. వసతుల కల్పనకు విరివిగా నిధులిచ్చారని చెప్పారు. జిల్లా దవాఖానాలో మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో నిరుపేద గర్భిణులకు ఎంతో మేలు జరిగిందన్నారు. దవాఖానలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అధునాతన సౌకర్యాలు కల్పించాలని, మందుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అపరిష్కృత సమస్యలను వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కాగా, జిల్లా దవాఖాన వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు. వారు రోగులను కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నారని అభినందించారు. ఇక్కడ దవాఖాన డీసీహెచ్చ్ ఎస్ డాక్టర్ రమాకాంత్, ఎంపీపీ బండారు ప్రవంతీ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్ కబ్జాపై ఆగ్రహం

ఆందోళన చేపడుతున్న కార్పొరేటర్, బస్తీ మహిళలు.

కోల్‌సిటీ, జనవరి 24: రామగుండం బల్దియా 7వ డివిజన్ పవర్‌హౌస్ కాలనీలోని సులభ్ కాంప్లెక్స్ కబ్జా వ్యవహారం చినికి చినికి గాలివానలా మారింది. కాంగ్రెస్ నేత మరికొందరితో కలిసి ఇటీవల సులభ్ కాంప్లెక్స్‌ను కబ్జా చేసి కూల్చివేశారని ఆ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవీ శ్రీనివాస్‌గౌడ్ స్థానికులతో కలిసి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే బల్దియా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహించిన డివిజన్ ప్రజలు గురువారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలతో హోరెత్తించారు. గత ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం నిర్మించిన సులభ్ కాంప్లెక్స్‌ను కబ్జా చేయడం ఏంటని నిలదీశారు. కాగా కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మతో కలిసి హుటాహుటినా ఘటనాస్థలానికి చేరుకున్నారు. బస్తీవాసులతో చర్చలు జరిపి శాంతి చేశారు. కూల్చివేతకు గురైన సులభ్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. బస్తీ వాసుల వాంగ్మూలం తీసుకున్న అధికారులు తప్పకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధ్యులపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ రమాదేవి మాట్లాడుతూ సులభ్ కాంప్లెక్స్ స్థలం తమదేనంటూ దౌర్జన్యంగా కూల్చివేయడం వెనుక రాజకీయ నేత హస్తం ఉందని ఆరోపించారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

పెద్దపల్లి, జనవరి25(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేదికను పుష్పాలతో ఆలంకరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను సందర్శకులు తిలకించేందుకు అసరమైన టెంట్లు, కర్చీలు ఏర్పాటు చేశారు. తాగు నీటి సౌకర్యం కల్పించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ జాతీయ పతాకావిష్కరణ చేసి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి సందేశం ఇవ్వనున్నారు. అనంతరం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి, విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించనున్నారు.

సేఫ్టీ జీఎంకు సన్మానం

రామగిరి, జనవరి 25: ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న సేఫ్టీ జీఎం ఎస్.సాంబయ్యను ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, పీవో నాగేశ్వరరావు సన్మానించారు. గురువారం ఏఎల్‌పీ గని ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో సన్మానించారు. ఇంజినీర్ సీతారాం, సేఫ్టీ అధికారి వెంకటరమణ, ఇంజనీర్ రఘురాం, జనార్దన్, తిరుపతి, అధికారులు ఉన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

గోదావరిఖని, జనవరి 25: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జేఎల్ఎన్ స్టేడియంలో డబ్ల్యూపీఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియర్ బై ఏరియాలో నిర్వహించిన వివిధ క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులకు కార్పొరేట్ నుంచి వచ్చిన క్రీడా దుస్తులను జీఎం చింతల శ్రీనివాస్ గురువారం పంపిణీ చేశారు. జీఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు రాంమోహన్, సీహెచ్ లక్ష్మీనారాయణ, ఆంజనేయ ప్రసాద్, బంగారు సారంగపాణి, రాజయ్య ఉన్నారు.

కోల్‌కతాలో సీపీఆర్ఎస్ బోర్డు సమావేశం

గోదావరిఖని, జనవరి 25: కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం -నాన్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం గురువారం కోల్‌కతాలో జరిగింది. బీఎంఎస్ తరపున కార్యదర్శి పీ.మాధవనాయక్, సభ్యులు హాజరై బొగ్గు గని కార్మికులు విరమణ తరువాత వైద్య సౌకర్యానికి సంబంధించిన ఇబ్బందులు, స్కీంలోని లోటు పాట్లపై సమావేశంలో చర్చించాలని కోరారు.

కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం

గోదావరిఖని, జనవరి 25: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని బీఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నీరటి శ్రీనివాస్ ప్రకటనలో ఖండించారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రమాణం స్వీకారం చేయలేదని అనడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉంటే సీతక్క ఆవిధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఆమెకు చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీల అమలు కో